షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# షణ్ముఖ వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 205 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 07 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 205 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 07, 2024 PAGES : 8 PRICE : 3/-

## 17నుంచి అమ్మవారి తెప్పోత్సవాలు

ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ప్రకటన

తిరుపతి,జూన్6(షణ్ముఖవెలుగు): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. జూన్ 17 నుంచి 21వ తేదీ వరకు మిగతా 2లో..



## 11న తెలుగుదేశం శాసనసభాపక్షం భేటీ


శాసనసభాపక్ష నేతగా చంద్రబాబు ఎన్నిక

గవర్నర్‌కు నివేదిక అందచేత

12న సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం

ప్రధాని మోడీ సహా పలువురు నేతల హాజరు

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడి



అమరావతి,జూన్6(షణ్ముఖవెలుగు): తెలుగుదేశం శాసనసభాపక్ష సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 11న టీడీఎల్పీ సమావేశం జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, తాజాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబుని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటామని చెప్పారు. ఆ నివేదికను గవర్నర్ కు పంపుతామని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం మర్నాడు జూన్ 12న ఉంటుందని అన్నారు. ఈనెల 11న టీడీఎల్పీ నేతగా చంద్రబాబుని ఎన్నుకుని గవర్నర్‌కు నివేదిక పంపుతామని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు మిగతా 2లో..



## రాష్ట్రప్రయోజనాలకోసం పనిచేద్దాం

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి

కేంద్రంతో సఖ్యంగా ఉంటూనే పనులు రాబట్టాలి

ఇకనుంచి మారిన చంద్రబాబును చూస్తారు

ఎంపిలకు నిరంతరం అందుబాటులో ఉంటా

కొత్తగా ఎన్నికైన ఎంపిలతో చంద్రబాబు సమావేశం

అమరావతి,జూన్6(షణ్ముఖవెలుగు): మనమంతా కలసి పని చేస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడదామని టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం కోసం ఎంపిలంతా కేంద్రంతో ఎప్పుడూ పోరాడుతూనే ఉండాలన్నారు. అలాగే తానూ ఎంపిలతో నిరంతరం టచ్‌లో ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి నుంచి ఎంపికైన కొత్త ఎంపిలతో సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎంపీలతో చంద్రబాబు మాట్లాడుతూ.. ఇకపై మీరంతా మారిన చంద్రబాబును చూస్తారని అన్నారు. చంద్రబాబు మారరు.. ఎవరి మాట వినరు అనే మాట ఇక వినిపించబోదని అన్నారు. ఇకపై తనను ఎంపీలు తరచూ కలుస్తూ ఉండాలని కోరారు. ఎంత బిజీగా ఉన్నా పక్కకు మిగతా 2లో..

## రాష్ట్రాన్ని గాడిలోపెట్టడమే తక్షణ కర్తవ్యం

కూటమి ప్రభుత్వంతో ముందుకు సాగాల్సిందే

మంత్రి పదవుల విషయంలో పట్టువిడుపులు ఉండాల్సిందే

కత్తిమీద సాములా చంద్రబాబు నాయుడు పరిస్థితి

**రాష్ట్రంలో టిడిపి కూటమి అతికొద్ది రోజుల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు, అప్పలను తేర్చడం కూడా అంతే కష్టం కానుంది. దీనికితోడు ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. ప్రభుత్వంలో జనసేన, బిజెపిలు భాగస్వామిగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం, మంత్రి పదవులను కేటాయించడం కత్తిమీద సాములాంటిదే. టిడిపిలో ఉన్న కొందరిని పక్కన పెడితే తప్ప బిజెపి, జనసేనలకు పదవులు ఇవ్వడం కుదరదు. అలాగే టిడిపిలో ఉన్న వారు కూడా చంద్రబాబు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి నడుచుకుంటేనే ఎపిలో నిర్ణయాలు సక్రమంగా ఉంటాయి. సిఎంగ ఆచంద్రబాబు ప్రమాణ స్వీకారం చేనున్న సందర్భంగా మంత్రివర్గంలో స్థానం కోసం ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.**

అమరావతి, జూన్6(షణ్ముఖవెలుగు): టిడిపి, జనసేన, బిజెపి సభ్యులతో ఉమ్మడిగా క్యాబినెట్ ఏర్పాటవుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రులుగా 25 మందికి అవకాశం ఉంది. వీటిలో పార్టీల వారీగా ఎన్ని అనేది తేలాల్సి ఉంది. సమర్థుడైన వ్యక్తిని స్పీకర్‌గా ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో ఉమ్మడి ఎపిలో స్పీకర్‌గా పనిచేసిన అనుభవం జనసేన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు ఉంది. ఆయన కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. టిడిపి నుంచి మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు పేరు మాత్రం మొదటి వరుసలో ఉంది. ఆయనకు గతంలో లానే ఆర్థిక, న్యాయ శాఖలు అప్పగించే అవకాశం ఉంది. 2019 నుండి 2024 వరకూ మిగతా 2లో..



## ప్రధాని మోడీతో పవన్ భేటీ

కుమారుడు అకీరా నందన్ పరిచయం

న్యూఢిల్లీ,జూన్6(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి జయకేతనం ఎగురవేయడమే గాకుండా.. జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఘన విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి తన కుటుంబంతో సహా హాజరయ్యారు. సతీమణి అన్నాలెజినోవా కొణిదెలతో పాటు తన కుమారుడు అకీరా నందన్‌ను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల మిగతా 2లో..

## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుస్తున్న అధికారులు

**కొందరిని మాత్రం అనుమతించని పోలీసులు**

**సంజయ్, పిఎస్ఆర్, రఘురామిరెడ్డిలకు నోఎంట్రీ**

**ఉండవల్లికి రాగానే తిప్పిపంపిన పోలీసులు**

అమరావతి,జూన్6(షణ్ముఖవెలుగు): జగన్ ప్రభుత్వంలో అధికారం చెలాయించి అక్రమంగా కేసులు మిగతా 2లో..


## సిఎస్ జవహర్‌రెడ్డి ఔట్!!

సెలవుపెట్టి వెళ్లిపోయినట్లు సమాచారం

సెలవుపై వెళ్లిన ఆర్థికశాఖ కార్యదర్శి రావత్

సలహాదారుల రాజీనామాలకు ఆదేశాలు

డిప్యుటేషన్ అధికారులపై నిర్ణయం పెండింగ్



అమరావతి,మే6(షణ్ముఖవెలుగు): ఎపిలో ప్రభుత్వం ఏర్పాటుకు ముందే పలు కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్ఆనయి. సెలవుపై వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది. దీంతో ఆయన సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఈ నెలాఖరును ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ కూడా సెలవుపై వెళ్లారు. అనారోగ్య కారణాలతో లీవ్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో వెంటనే కొత్త సీఎస్‌ను నియమించే అవకాశముంది. మరోవైపు ఇప్పటికీ రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. త్వరలో మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్‌ను నియమించే అవకాశాలు మిగతా 2లో..

## ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

పోలీస్ వ్యవస్థ నిస్తేజంగా మారింది

ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ ఆవేదన

అమరావతి,మే6(షణ్ముఖవెలుగు): ఎపిలో కొత్త ప్రభుత్వం ఏర్పడక ముందే తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాక ముందే టీడీపీ ముఠాలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 2లో..



## గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల అధికారుల భేటీ

కొత్తగా ఎన్నికైనా ఎమ్మెల్యేల జాబితా అందచేత

అమరావతి,జూన్6(షణ్ముఖవెలుగు): రాష్ట్ర శాసనసభకు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ జస్టిస్ నజీర్‌కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అందచేశారు. ఈ మేరకు మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజరు కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీందర్ కుమార్ తదితరులు గురువారం మిగతా 2లో..

## ఎపిలో సలహాదారులను తొలగిస్తూ ఉత్తర్వులు

మంత్రులు పేషీల్లో ఫైళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

అమరావతి,జూన్6(షణ్ముఖవెలుగు): రాష్ట్రంలోని సలహాదారులను అందర్నీ ఏపీ ప్రభుత్వం తొలగించింది. మొత్తంగా 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4వ తేదీ నుంచి తొలగింపు ఉత్తర్వుల్లో జీఏడీ వెల్లడించింది. మిగతా 2లో..



## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

పార్టీ విధానాలే ఓటమికి కారణమన్న బొత్స

విజయనగరం,మే6(షణ్ముఖవెలుగు): ఏపీలో వైసీపీ ఘోర పరాజయం తర్వాత.. ఓడిపోయిన ఆ పార్టీ అభ్యర్థులు ఒక్కొక్కరు మీడియా ముందుకు వస్తున్నారు. తాజాగా మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వైసీపీ ఓటమిపై స్పందించారు. ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో వైసీపీ ఘోర ఓటమికి పార్టీ విధానాలే కారణమని ఒప్పుకున్నారు. అంటే జగన్ ఏకపక్ష మిగతా 2లో..



## స్టాక్‌మార్కెట్‌లో భారీ స్కామ్

జెపిసితో విచారణ జరిపించాలి

కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ,జూన్6(షణ్ముఖవెలుగు): స్టాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మిగతా 2లో..

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

రాహుల్ ఎంపికకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ ఎంపిలు

న్యూఢిల్లీ,మే6(షణ్ముఖవెలుగు): ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మిగతా 2లో..

## ప్రక్షాళన దిశగా బిజెపి

పార్టీ అధ్యక్షుడు నడ్డాను తప్పించే యత్నం

కొత్త అధ్యక్షుడి రేసులో శివరాజ్‌సింగ్ చౌహాన్?

న్యూఢిల్లీ,మే6(షణ్ముఖవెలుగు): లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి అనుకున్న మేర ఫలితాలు రాకపోవడంతో పార్టీని ప్రక్షాళన చేసే దిశగా ఆలోచన చేస్తోంది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు నడ్డ పదవీకాలం ముగిసింది. ఎన్నికల ముందు అధ్యక్షుడి పదవీ కాలాన్ని పొడిగించారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడి మార్పు తథ్యమంటూ చర్చ లేచింది. ఇందులో భాగంగా బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను తప్పించి ఆ స్థానంలో మరో సీనియర్ నేతకు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతలకు అవకాశం ఇచ్చే సూచనలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం సిఎంగా పని చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఆయన్నే పార్టీ అధ్యక్ష పదవి వరించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇటీవల జరిగిన మిగతా 2లో..




## స్టాక్‌మార్కెట్‌లో భారీ స్కామ్

మొదటిపేజీ తరువాయి..

జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోంమంత్రి చెప్పారని.. ఈ విషయం ఆయనకు ఎలా తెలుసని ప్రశ్నించారు. ఇది స్టాక్ మార్కెట్లో అత్యంత పెద్ద స్కాం అన్నారు. స్టాక్ మార్కెట్ల విషయంపై మొదటిసారిగా ప్రధాని మోదీ మాట్లాడారన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తమ విధులను దుర్వినియోగం చేశారన్నారు. జూన్ 3 పెరిగిన స్టాక్ మార్కెట్లు.. జూన్ 4న పడిపోయాయన్నారు. ఎన్నికల అనంతరం మీడియా తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే విషయంలో మోదీ ప్రమేయం ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 20 కోట్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్ట్ చేశారన్న ఆయన... మోసాలపై జెపిసి విచారణ జరగాలని అన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లకు .. ఎగ్జిట్‌పోల్స్‌కు ఏమైనా సంబంధం ఉందా.. ఎగ్జిట్ పోల్స్ చేసిన వారికి బీజేపీతో సంబంధం ఉందా.. స్టాక్ మార్కెట్ల పడిపోవడంతో ఇన్వెస్టర్లు 30 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ ఇంటర్నల్ సర్వేలో 220 సీట్లు వస్తాయని ముందే వారికి తెలుసన్నారు. ఎన్నికల తరువాత షేర్లు పెరుగుతాయని ప్రధానిమోదీ, హోం మంత్రి అమిత్ షా పదే పదే ఎందుకు చెప్పాల్సి వచ్చిందని రాహుల్ ప్రశ్నించారు.

# రాష్ట్రప్రయోజనాలకోసం పనిచేద్దాం



మొదటిపేజీ తరువాయి..

వచ్చి మరీ ఎంపీలతో మాట్లాడతానని అన్నారు. రాష్ట్రంలో ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండబోదని.. పూర్తి రాజకీయ పాలన తెస్తామని అన్నారు. ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు. ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు. చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు.. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలందరూ తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మీతో మాట్లాడతాను. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు - అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకపై ప్రతి అంశాన్ని నేను వింటాను.. నేనే చూస్తాను. ఇకపై రాజకీయ పరిపాలన ఉంటుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేయాలి. అందరూ ఎవరి పరిధిలో వారు పనిచేయాలి. ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు పడిన ఇబ్బందులు నాకు చాలా మనోవేదన కలిగించాయి -నేతలు, కార్యకర్తల కష్టం, త్యాగం, కృషి వల్లే ఇవాళ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈనెల 12 ప్రమాణ స్వీకారం చేస్తా. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. ఎన్నికల్లో గెలిచినందుకు వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రివర్గ కూర్పు.. తెదేపాకు ఉన్న ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు పార్టీ ఎంపీలతో చంద్రబాబు శుక్రవారం దిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి వారితో కలిసి హాజరుకానున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైకాపా ఎంపీలు జగన్ కేసుల మాఫీ అజెండాతోనే దిల్లీలో పైరవీలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్న చంద్రబాబు.. అందుకు తగ్గట్టుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలి, ఆ తర్వాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుంది అని గుర్తించాలన్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరూ అనుకోవద్దని అన్నారు. సీఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించానని, వచ్చేందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

అందుబాటులో ఉన్న పలువురు ఎంపీలు ఉండవల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఇతర ఎంపీలు జూమ్ కాల్ ద్వారా టీడీపీపీలో పాల్గొన్నారు. ఎంపీలు అందరికీ చంద్రబాబు నాయుడు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.

రేపటి ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి కూటమిలో భాగమైన టీడీపీ ఎంపీలు అంతా హాజరవ్వనున్నారు.

నియోజకవర్గాల్లో ఉన్న ఎంపీలు నేటి రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు. పార్లమెంటరీ భేటీ తర్వాత టీడీపీ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. మోదీ, చంద్రబాబు, పవన్ కృషి వల్లే భారీ విజయం నమోదైందని అన్నారు. తెలుగు ప్రజల్లో ఉన్న కసి కూడా భారీ విజయానికి కారణం అన్నారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో ప్రయాణిస్తున్నామని అన్నారు. ఎన్డీఏ కూటమికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు కావాల్సి ఉందని అన్నారు. సమావేశానికి అందుబాటులోని లేని ఎంపిలు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## 17నుంచి అమ్మవారి తెప్పోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

ఐదు రోజుల పాటు తెప్పోత్సవాలు జరుగనున్నాయని వివరించారు. ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. జూన్ 17న మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు సుందరరాజ స్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారని వెల్లడించారు. జూన్ 20న రాత్రి 8.30 గంటలకు గజవాహనం, 21న రాత్రి 8.30 గంటలకు గరుడ వాహనసేవను ఘనంగా నిర్వహించనున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం , ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశామని పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని గాడిలోపెట్టడమే తక్షణ కర్తవ్యం

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులుగా కీలకపాత్ర పోషించిన వారికి తొలి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే శ్రీకాకుళం జిల్లా నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇద్దరిలో ఒకరికి ఇచ్చే అవకాశం ఉంది. విజయనగరం నుంచి మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కె మురళీమోహన్, ఆర్‌విఎస్‌కెకె రంగరావు, అదితి గజపతిరాజు ఆశిస్తున్నట్లు తెలిసింది. విశాఖపట్నం నుంచి వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుకు అవకాశం ఉంటుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు రేసులో ఉన్నారు. పశ్చిమ గోదావరి నుంచి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, ఉమ్మడి కృష్ణా నుంచి కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి లో ఇద్దరిలో ఒకరికి, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వర రావు, మైలవరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పోటీపడుతున్నారు. గుంటూరు నుంచి రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మహిళా కోటాలో గుంటూరు పశ్చిమ నుండి భారీ మెజార్టీతో గెలిచిన గల్లా మాధవి రేసులో ఉన్నారు. ప్రకాశం నుంచి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో బాల వీరాంజనేయస్వామి గత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. నెల్లూరు జిల్లా నుంచి మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పేర్లు రేసులో ఉన్నాయి. ఈ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఖాయంగా దక్కుతాయని చెబుతున్నారు. కడప జిల్లా నుంచి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, కర్నూలు జిల్లా నుంచి టిజి భరత్, మైనార్టీ కోటాలో ఎన్‌ఎండి ఫరూక్, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్లు వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రేసులో ఉన్నారు. చిత్తూరు నుంచి పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. పిఠాపురం సీటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు త్యాగం చేసిన వర్మకు ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉంది. కూటమిలో మిత్రపక్షాలైన జనసేన, బిజెపి పార్టీల నుంచి కూడా మంత్రి పదవులు కోరుతున్న ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. జనసేన నుంచి తెనాలి నుంచి గెలిచిన ఆ పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, అనకాపల్లి నుంచి గెలిచిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్, రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి నుంచి విజయవాడ పశ్చిమ నుంచి గెలిచిన సుజనా చౌదరి, అనంతపురం జిల్లా ధర్మవరం నుంచి గెలిచిన సత్యకుమార్, జమ్మలమడుగు నుంచి గెలిచిన ఆదినారాయణ రెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, విశాఖపట్నం ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్లు వినిపిస్తున్నాయి. యితే జిల్లాల వారీగా కాకుండా అనుభవం, అర్హతలను బట్టి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొందరిని నిర్దయగా పక్కన పెట్టాల్సి ఉంటుంది. ఎపి పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాల్సి ఉన్న క్రమంలో మంత్రి పదవులు పెద్దగా పట్టింపు కారాదు.

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

మొదటిపేజీ తరువాయి..

మొగ్గు పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండియా కూటమితో కాంగ్రెస్ అనూహ్యంగా బలపడింది. 99 స్థానాలు సాధించి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ క్రమంలో లోక్‌సబలో ప్రతిపక్ష నేత ఎవర్న చర్చ సాగుతోంది. ఈ మేరకు ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేనను ముందుండి నడిపించిన రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్లు వచ్చింది కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హోదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. ప్రతిపక్షనేత గట్టిగా ఉంటేనే లోక్‌సభలో వాణి వినిపించడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. కేబినెట్ హోదా కూడా వస్తుంది. ఈ క్రమంలో నాయకుడిగా ఎదుగేందుకు అవకాశం కూడా ఉంటుంది. రాహుల్ గాంధీయే విపక్ష నేతగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు కూడా కోరుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే...కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగ్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ రాహుల్ గాంధీయే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నేను ప్రజలను ఓట్లు అడిగింది రాహుల్ గాంధీ పేరు చెప్పుకునే. లోక్‌సభలో ఆయనే ప్రతిపక్ష నేతగా ఉండాలి. ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలంతా ఈ ప్రతిపాదనకు మద్దతునిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏం నిర్ణయిస్తుందో వేచి చూస్తాం అని ట్వీట్ చేశారు.



## ఎపిలో సలహాదారులను తొలగిస్తూ ఉత్తర్వులు

అంటే ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచే ఈ తొలగింపు ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఇదిలా ఉండగా.. బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు 20 మంది సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చేయని వారిని తాజాగా ప్రభుత్వం తొలగించింది. మరోవైపు మంత్రుల పేషీల్లోని సిబ్బందిని జీఏడీ మాతృ శాఖలకు పంపింది. ఈ నెల 11వ తేదీలోగా ఆయా మంత్రుల పీఏ, పీఎస్, ఏపీఎస్‌లను వారి వారి మాతృ శాఖల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులిచ్చారు. మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులను, డాక్యుమెంట్లను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించారు. ఫర్నిచర్, కంప్యూటర్, స్టేషనరీల జాబితాను అక్నాలెడ్జ్ చేసి ఇవ్వాలని.. నో డ్యూస్ సర్టిఫికెట్లు తీసుకోవాలని.. మంత్రుల నివాసాల్లో ఉన్న ఫర్నిచర్‌ను కూడా అక్నాలెడ్జ్ చేసివ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల నివాసాల్లో ఉన్న ఫైళ్లను కూడా సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించింది.

## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుస్తున్న అధికారులు

మొదటిపేజీ తరువాయి..

పెట్టి వేధించన అధికారులకు టిడిపి షాక్ ఇచ్చింది. చంద్రబాబును కలిసేందుకు వచ్చిన ఆ అధికారులను సెక్యూరిటీ సిబ్బంది వెనక్కి పంపారు. కాబోయే సీఎం చంద్రబాబును కలిసేందుకు యత్నించిన వివాదాస్పద ఐపీఎస్ అధికారులకు అనుమతి నిరాకరించారు. మర్యాదపూర్వక భేటీ పేరుతో రాగా పోలీసులు అడ్డుకున్నారు. చంద్రబాబును కలిసేందుకు సీఐడీ చీఫ్ సంజయ్ యత్నించారు. కరకట్ట గేటు వద్దే కానిస్టేబుళ్లు ఆయన కారును ఆపి వెనక్కి పంపారు. చంద్రబాబుపై అక్రమ కేసుల నమోదులో సంజయ్ కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల ఫలితాలు రాగానే విదేశాలకు వెళ్లేందుకు సెలవు పెట్టారు. అది కూడా రద్దయినట్లు సమాచారం. మర్యాదపూర్వక భేటీ పేరుతో సంజయ్ వచ్చిన విషయాన్ని అధికారులకు గేటు సిబ్బంది చెప్పారు. అనుమతి లేదని చెప్పడంతో ఆయన కారును వెనక్కి పంపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు గురువారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకోగా అనుమతి లేదని చెప్పారు. ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఆయన్ను ఎన్నికల సంఘం తప్పించింది. ఆ తర్వాత అనధికారికంగా కూడా వైకాపా కోసం పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు



నివాసానికి వెళ్లే మార్గంలో ప్రధాన గేటు వద్దే కానిస్టేబుళ్లు పీఎస్ఆర్ కారును ఆపారు. లోపలికి అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక ఆయన వెనుదిరిగారు. మరో సీనియర్ ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అనుమతి నిరాకరించారు. చంద్రబాబును కలిసేందుకు ఫోన్‌లో అధికారులను ఆయన అనుమతి కోరగా తిరస్కరించారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసే సమయంలో రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో వైకాపాకు విధేయుడిగా ఉన్నారంటూ ఈసీ ఆయనపై కొరడా ఝుళిపించింది. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికీ ఈ పరిస్థితే ఎదురైంది. వైకాపా ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. చంద్రబాబును కలిసేందుకు వెళ్లగా అనుమతి లేదని గేటు వద్దే పోలీసులు ఆయన కారును ఆపారు. దీంతో వేణుగోపాల్‌రెడ్డి వెనుదిరిగారు. మొత్తంగా గతంలో అతిగా వ్యవహరించిన అధికారుల చిట్టాను దగ్గర పెట్టుకున్న టిడిపి నేతలు చంద్రబాబును కలిసేందుకు రాకుండానే వెనక్కి పంపుతున్నారు. దీంతో వీరికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాలతో పాటు.. ఎమ్మెల్యేల కు విలువ ఇవ్వకపోవడం, ప్రతిపక్ష నాయకులను వేధించడం వంటి నిర్ణయాలే తమ ఓటమికి కారణమని బొత్స సత్యనారాయణ పరోక్షంగా చెప్పకనే చెప్పినట్లైంది. వైసీపీ విధానాలు నచ్చకనే ప్రజలు ఇలాంటి తీర్పు ఇచ్చారని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజాపాలన అందిచమని వైసీపీకి గతంలో అధికారం ఇస్తే.. ప్రజల అభిప్రాయానికి భిన్నంగా వ్యవహరించడంతోనే వైసీపీ అభ్యర్థులను ఓడించారని మాజీ మంత్రి తెలిపారు. ఓటమికి పార్టీలో ఏ ఒక్కరినో నిందించలేమని.. పార్టీ విధానాలే కారణమన్నారు. మా పార్టీ కంటే కూటమి మెరుగైన పాలన అందిస్తుందని ప్రజలు ఆశించారని.. అందుకే టీడీపీ కూటమిని గెలిపించారని చెప్పారు. పార్టీని మరింతగా క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునేందుకు ఓ స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో అమలు కావాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు వరకు వైసీపీ అధినేత జగన్ తీసుకునే ప్రతి నిర్ణయం ఎంతో గొప్పదంటూ బొత్స సత్యనారాయణ సమర్థిస్తూ వచ్చారు. పార్టీలో కీలకనేతగా ఉన్న ఆయన జగన్ ప్రతి నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చినా అధినేత నిర్ణయంపై ఎటువంటి అభ్యంతరం చెప్పేవారు కాదు. జగన్ ఎంతో గొప్పగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స సత్యానారాయణ మాట మారిందనే విషయం స్పష్టమవుతోంది. ఓటమికి పార్టీ విధానాలే కారణమని పరోక్షంగా ఓటమి మొత్తానికి జగన్మోహన్ రెడ్డి వైఖరి కారణమంటూ చెప్పారు. దీంతో ఫలితాల తర్వాత బొత్స సత్యనారాయణ మాట మార్చారనే చర్చ జరుగుతోంది. బొత్స సత్యనారాయణ వ్యాఖ్యల తర్వాత ఆయన వైసీపీని వీడి కాంగ్రెస్‌లో చేరతారా అనే చర్చ జరుగుతోంది. వైసీపీ ఈ ఎన్నికల్లో తుడిచిపెట్టుకునిపోవడంతో.. ఆ పార్టీలో ఉండి రాజకీయాలు చేయలేమనే ఆలోచనలో బొత్స ఉన్నట్లు తెలుస్తోంది. రెండు, మూడు నెలల తర్వాత తన అనుచరులతో చర్చించి కాంగ్రెస్‌లో చేరవచ్చనే చర్చ నడుస్తోంది. బొత్స రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచిచూడాల్సి ఉంది.

## గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల అధికారుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలిసారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు. ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గం సిఫార్సు మేరకు ఏపీ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందాయి. వైకాపా 11 స్థానాల్లో విజయం సాధించింది. దీంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ప్రక్షాళన దిశగా బిజెపి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఘన విజయం సాధించి రాష్ట్రంలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ అధిష్టానం కొన్ని నెలల క్రితం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ నియమితులయ్యారు. అయితే చౌహాన్ బీజేపీ సీఎంగా16 ఏళ్లకుపైగా పనిచేశారు. ఆయన్ని సీఎం పదవి నుంచి తొలగించినప్పటి నుంచి కొంత అసంతృప్తితో ఉన్నారు. తాజా ఎన్నికల్లో ఆయన ఎంపిగా గెలిచారు. దీంతో ఆయన్ని అధిష్టానం ఢిల్లీకి పిలిపించడంతో అధ్యక్ష పదవి ఆయన్ని వరించబోతోందనే చర్చ నడుస్తోంది. ఆయనతో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని సైతం అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో విదిషా నుంచి పోటీ చేసిన చౌహాన్ సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 8,21,408 మెజారిటీతో గెలుపొందారు. ఆయనకు11,16,460 ఓట్లు రాగా, రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్ భాను శర్మ 2,95,052 ఓట్లతో సరిపెట్టుకున్నారు.

## ప్రధాని మోడీతో పవన్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈసందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం పవన్‌కల్యాణ్‌కు ఆయన సతీమణి హారతి ఇస్తున్న వీడియోలోనూ వెనక అకీరానే కనిపించాడు. ఆ తర్వాత తెదేపా అధినేత చంద్రబాబు వద్దకు వెళ్లినప్పుడు పవన్.. అకీరాను తీసుకెళ్లారు. చంద్రబాబుకు పరిచయం చేయడమే కాకుండా, ఆయన కాళ్లకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకోమని సూచించారు. ఫలితాల రోజున ఆ ఫొటోలు విపరీతంగా వైరల్ అయ్యాయి.

## 11న తెలుగుదేశం శాసనసభాపక్షం భేటీ

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణ స్వీకారం 12న ఉంటుందని వెల్లడించారు. ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల నేతల్ని ఆహ్వానిస్తున్నా మన్నారు. ఒడిశా సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాలకు మోదీ,చంద్రబాబు వెళతారని తెలిపారు. ఓటమి చూశాక కూడా జగన్ తీరు మారలేదని విమర్శించారు. అసహనంతో తెలుగుదేశం శ్రేణులపై దాడుల్ని ప్రేరేపిస్తూ.. తామేదో దాడులు చేస్తున్నట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బుచ్చయ్యచౌదరి మండిపడ్డారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల అధినేతల్ని ఆహ్వానిస్తున్నట్లు బుచ్చయ్య చౌదరి చెప్పారు. ఇటు చంద్రబాబు ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరవుతారని చెప్పారు. ఇంకా ఒడిశా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి కూడా చంద్రబాబు వెళ్తారని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఈ ఎన్నికల్లో దారుణ



ఓటమి చవి చూసినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. ఓడిపోయాననే అక్కసుతో జగన్ మోహన్ రెడ్డి ఇంకా టీడీపీపై తన ఆగ్రహాన్ని వెళ్లగక్కుతున్నారని అన్నారు. అసహనంతోనే పదే పదే టీడీపీ శ్రేణులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని.. తాము దాడులు చేస్తున్నట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## సిఎస్ జవహార్‌రెడ్డి ఔట్!!



మొదటిపేజీ తరువాయి..

మెండుగా ఉన్నాయి. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ గత ప్రభుత్వంలో కొన్ని రోజులు అదనపు సీఎస్‌గా వ్యవహరించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటీ మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఇదిలావుంటే బుధవారం చంద్రబాబును సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 12న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. మరోవైపు జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన పలువురు కీలక ఐఏఎస్ అధికారులు సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఇక గత ప్రభుత్వంలో సీఎస్ జవహర్ రెడ్డి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో ఆయన కుమారుడు ప్రమేయం ఉన్నట్లు జనసేన పార్టీ నాయకుడు మూర్తి యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆ విమర్శలకు సీఎస్ జవహరెడ్డి సైతం స్పందించారు. అనంతరం విశాఖ వేదికగా జరిగిన భూ కుంభకోణంపై సీఎస్ జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ పలు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ సీఎస్ జవహరెడ్డికి సవాల్ విసిరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం రానున్న దృష్ట్యా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రిలీవ్ చేయాలని ఇప్పటికే పలువురు అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారిపై గతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రాష్ట్రంలో టీచర్ల బదిలీలపై ఎన్నికల కోడ్‌కు ముందు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేశారు. ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని డీఈవోలను ఆదేశించారు. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలకు ముందు మొత్తం 1800 మంది టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. సీఎం పేషీలోని కొందరు అధికారుల ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

మొదటిపేజీ తరువాయి..


తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం' అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# తీగలేరు.. కదలిక లేదు

## పరిపాలనా అనుమతులతోనే టి 5 కాలువ సరి
## ఏడాది కావస్తున్నా ప్రారంభించని పనులు
## మూడు మండలాల రైతుల ఎదురుచూపులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 6)
పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల ప్రాంతాల్లో సాగునీటి వనరులు లేక రైతులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బోర్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించినా ఫలితం కానరాక అప్పులపాలైన వారెందరో. నీటిని కొని ట్యాంకర్లతో తెప్పించి పొలాలు తడిపే దృశ్యాలు ఎటుచూసినా కనిపిస్తుంటాయి. వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా తీగలేరు 5 కాలువ నీళ్ల వస్తే వెతలు తీరుతాయని ఏళ్లుగా వారంతా ఎదురుచూస్తున్నారు. ఆ మధ్య దీనికి కదలిక రావడంతో సంతోషించారు. ఇప్పుడు ఏడాది కావస్తున్నా పనులకు టెండరు ప్రక్రియ పూర్తికాకపోవడంతో అసలు ఇది సాకారమయ్యేనా అన్న ఆవేదన వ్యక్తమవుతోంది. తీగలేరు ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గంలో 66,300 ఎకరాలు సాగులోకి తీసుకురావాలన్నది గతంలో పెట్టుకున్న



లక్ష్యం. దీని ఆయకట్టు కింద యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లోని భూములను మాత్రమే చూపించడంతో పుల్లలచెరువు రైతులు ఆందోళన చేపట్టారు. టి 5 కాలువను పుల్లలచెరువులోని కొత్తచెరువు వరకు పొడిగించాలని తద్వారా యంద్రపల్లి, కొమరోలు, పీఆర్‌సి తాండా, మల్లాపాలెం, రాచకొండ, వెంకటరెడ్డిపల్లి, ఉమ్మడివరం పులల్లచెరువుతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు తాగు, సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగుతాయని కోరుతూ వచ్చారు. దీంతో గత ప్రభుత్వం నిర్మాణానికి సంకల్పించింది. టి 5 పరిధిలో 11,500 ఎకరాల ఆయకట్టు వస్తుందని పేర్కొంది. డిపిఆర్ సిద్ధం చేసి టెండర్లు పిలిచింది. సాంకేతిక కారణాలు చూపి అప్పటి గుత్తేదారు సంస్థ కాలువ నిర్మాణం నిలిపివేసింది.

**మరో దఫా ఆమోదం తెలిపినా..**

మొదటి అలైన్‌మెంట్ ప్రకారం నల్లమల సాగర్ నుంచి తీగలేరు ప్రధాన కాలువ యర్రగొండపాలెం మండలంలోని వీరాయపాలెం సమీపంలో 48.15 కిమీ వద్ద ముగియనుంది. అక్కడి నుంచి టి 5 కాలువ మొదలవ్వాలి. ఓ ప్రైవేటు సంస్థ ద్వారా సర్వే చేసి అటవీ సరిహద్దును ఆనుకొని కాలువ తీసి పుల్లలచెరువు సమీపంలోని చిన్న కండ్లేరు చెరువులో కలిసేలా అప్పటి టిడిపి ప్రభుత్వం డిజైన్ చేసింది. గడిచిన వైసీపీ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాటు ఆ కాలువ పనులను పట్టించుకోలేదు. అనంతరం గతంలో రీడిజైన్‌కు ఆమోదం తెలుపుతూ పచ్చజెండా ఊపింది. గతేదాది ఆగష్టులో తీగలేరు బ్రాంచ్ కాలువకు రూ.83.78 కోట్లతో పరిపాలరా అనుమతులు ఇస్తూ జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఈ పనులు చేస్తున్న జయ ప్రకాష్, గాయత్రి కంపెనీలకు కాకుండా టెండర్లను పిలిచి కొత్త గుత్తేదారుకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు వెలువడి ఏడాది కావస్తున్నా కాలువ నిర్మాణానికి చర్యలు లేవు. పనుల

(తరువాయి 4లో...)

# మైనర్ బాలిక దారుణ హత్య

(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, జూన్ 6)
మైనర్ బాలికను దారుణంగా హత్య చేసిన సంఘటన మండల కేంద్రమైన అర్ధవీడులో గురువారం జరిగింది. వివరాల మేరకు అర్ధవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పుచ్చకాయల రమణారెడ్డి దత్తత కుమార్తె అయిన శాన్వి రెడ్డి (9)ని మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. బయటికి వెళ్ళి వచ్చిన తండ్రి ఇంటికి వచ్చేసరికి గేట్లు తెరిచి ఉండడంతో అనుమానస్పదంగా బెడ్ రూంలోకి వెళ్ళి చూసేసరికి తలపై దిండు ఉండటంతో తీసాడు. గొంతు కోసి రక్తం మడుగులో ఉండడంతో కేకలు వేస్తూ బయటికి తీసుకెళ్లాడు. స్థానిక వైద్యులు పరిశీలించి మరణించిందని నిర్ధారించారు. విషయన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు నుండి డాగ్ స్క్వాడ్ అనుమానాస్పదంగా ఇంటిలోనే తిరిగింది. పూర్తి వివరాలు విచారణలో తేలనున్నాయి.





# శ్రీవారిని దర్శించుకున్న దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)
తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని గురువారం ఉదయం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంచి పరిపాలన చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని తిరిగి పునరుద్ధరిస్తామని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గోడౌన్‌లకు ఈవీఎంలు

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 6)
జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో సంబంధిత ఈవిఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఒంగోలు మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌లో భద్రపరచినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. జిల్లలో ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో సంబంధిత ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను ఒంగోలు మామిడిపాలెంలోని ఈవీఎం గోదాములకు తరలించగా గురువారం ఉదయం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగింది.

(తరువాయి 4లో...)





# అరుణాచలేశ్వరుని సన్నిధిలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 6)
మార్కాపురం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన కందుల నారాయణరెడ్డి గురువారం ఉదయం అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# తీగలేరు.. కదలిక లేదు

శంకుస్థాపనకు ముఖ్యమంత్రిని కూడా ఆహ్వానించనున్నట్లు పరిపాలనా అనుమతులు వచ్చిన సంధర్భంగా మాజీ మంత్రి సురేష్ ప్రకటించడాన్ని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. జులై నెలలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేత శంకుస్థాపన చేయిస్తామని మాజీ మంత్రి సురేష్ ప్రకటించారు కూడా. ప్రస్తుతం ప్రభుత్వం తిరిగి టీడీపీ అధికారంలోకి రావడంతో టి 5 కాలువ గురించి పట్టించుకుని టెండర్ పూర్తి చేసి పనులు చేపట్టాలని ఈ ప్రాంత రైతాంగం కోరుకుంటున్నారు. మరి ఆ దిశగా ప్రస్తుత టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అడుగులు వేస్తారో లేదో చూడాలి మరి...!



# గోడౌన్‌లకు ఈవీఎంలు

ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో జిల్లాలోని 8 నియోజక వర్గాలకు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను వేర్వేరుగా ఒంగోలు మామిడిపాలెంలోని ఈవిఎం గోడౌన్ లో పటిష్టమైన భద్రత మధ్య భద్రపరచినట్లు భద్రపరిచడం జరిగిందన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌ను కూడా జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూముకు తరలించి భద్రపరచడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ ప్రక్రియలో ఒంగోలు, దర్శి నియోజకర్గం ఆర్‌వోలు సుబ్బారెడ్డి, లోకేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కాలేషా బేగ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, బిజెపి ప్రతినిధి రాజశేఖర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# నేటి తరానికి ఆదర్శనీయం నల్లూరి' అన్న'

## ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు
## ఘనంగా నల్లూరి వెంకటేశ్వర్లు 90వ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, యువజన ఉద్యమానికి, ప్రజా కళా రంగానికి నల్లూరు వెంకటేశ్వర్లు పేరు వింటేనే నూతన ఉత్తేజం వస్తుందని ఏఐటీఈసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు అన్నాడు. మద్దిపాడు మండలం మారెళ్ళ గుంట పాలెం లోని ఆసరా కేంద్రంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) 90వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆసరా కేంద్రం అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓబులేసు ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి, యువజన రంగానికి, విద్యార్థి రంగానికి, కళా రంగానికి అన్న నెల్లూరు చేసిన సేవలు చిరస్మనీయమన్నారు.ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఆయన కేవలం మారెళ్ళ గుంట పాలెం కు చెందిన వ్యక్తి కాదని రాష్ట్ర వ్యాపితంగా వేలాదిమంది కళాకారులను తీర్చిదిద్దిన వ్యక్తి అన్నారు. ప్రజా కళా రంగానికి ప్రతినిధి అన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ నల్లూరి వెంకటేశ్వర్లు రాష్ట్రంలో యువజన ఉద్యమానికి, కళా ఉద్యమానికి, విద్యార్థి ఉద్యమానికి రథసారథిలా పనిచేశారన్నారు. సమాజంలో రాజకీయ, నైతిక విలువలు అతను నవ్వుతున్న నేటి రోజులలో నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నేటికీ ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతున్న అన్న నల్లూరి జీవితం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ తరపున, ఏఐటియుసి తరపున అన్న నల్లూరి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్,ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఆసరా కేంద్రం కార్యవర్గ సభ్యులు నాతాని భూపతి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, రమేష్( హైదరాబాద్), ఏపీ ప్రజానాట్యమండలి తరపున పూర్ణచంద్రరావు (గుంటూరు), అంజయ్య నగర్ సిపిఐ పార్టీ నాయకులు పావులూరి అంజయ్య, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికులకు ఎల్లప్పుడు అండగా ఉంటా ఇమ్మడి కాశీనాథ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 6)**

జన సైనికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మార్కాపురం జనసేన ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ అన్నారు. గురువారం పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయనను తన కార్యాలయంలో కలిసి అభినందించారు. కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గెలుపులో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాశీనాథ్ వెల్లడించారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను మరవనాన్ని హామీ ఇచ్చారు.

# కార్యకర్తలు అధైర్యపడొద్దు వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 6)**

యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు స్వల్ప మెజారిటీతో ఓటమి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మండలంలోని దేవరాజుగట్టు ఎంపీటీసీ దండా వెంకటేశ్వరరెడ్డిని గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం కలిసి హత్తుకొని ఓదార్చారు. కార్యకర్తలు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.



# విద్యకు అవరోధమైన జీవో 117ను రద్దు చేయాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం,ప్రకాశం జిల్లా అభ్యాస వర్గ కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాలాజీ మాట్లాడుతూ విద్యకు ప్రతిబంధకంగా మారిన జీవో 117 రద్దు చేయాలని, నూతన ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, డిఈఓ ఫుల్‌లో పండితుల పోస్టులు అప్గ్రేడ్ చేయాలన్నారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ స్కీం వర్తింపచేయాలని, మెగా డీఎస్సీ వీలైనంత త్వరలో ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి . దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆపస్ ముందుంటుందని, జిల్లాలోని ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ పూర్తిచేసిన డీఈవోకి అభినందనలు తెలియజేశారు.

జిల్లా గౌరవ సలహాదారు కె.వీరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాజిటివ్ దృక్పథంతో ఉండాలని, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడంలో సహాయకారులుగా పని చేయాలని కోరారు. ఆపస్ ద్వారా సాధించబడిన ఏకీకృత సర్వీసు రూల్స్ ఫలాలను ఉపాధ్యాయులకు అందించాలని, సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని, ఈ హెచ్‌ఎస్ పథకాన్ని సరిచేసి సక్రమంగా వినియోగంలోకి తేవాలని, ఏపీ జిఎల్ఐ మిస్సింగ్ క్రెడిట్‌లను గత షెడ్యూల్ ఆధారంగా వారే పరిష్కరించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభరి కె వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే ప్రకాష్, కె మాధవ శర్మ, జిల్లా బాధ్యులు కే. శంకర్రావు, బివిఎస్ గుణ ప్రసాద్, వై కోటేశ్వరరావు, కె నరసింహ, యంఎన్‌కే శర్మ, వి మార్కండేయులు, శంకర్, ఆర్ పవన్ కుమార్, జిల్లా, మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత స్వార్థాలతో అల్లర్లు సృష్టించవద్దు ఎస్ఐ జి కోటయ్య హెచ్చరిక

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)**

పొదిలి ఎస్ఐ జి కోటయ్య సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం గురువారం మండలంలోని కొండాయపాలెం, నందిపాలెం, పోతవరం, అక్కచెరువు ఉన్న గురవయపాలెం, తలమల, ఉప్పలపాడు, ఏలూరు, సల్లూరు గ్రామాలలో శాంతిభద్రత విషయంలో ఏదైనా సమస్యలు ఉన్నాయని గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి, ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఎస్ఐ జి కోటయ్య కోరారు. అదే విధంగా ఏదైనా వ్యక్తిగత స్వార్థాలతో అల్లర్లు సృష్టిస్తే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## కొండపి టీడీపీ ఎమ్మెల్యే స్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన సింగరాయకొండ జనసేన వీర మహిళలు





**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 6)**

కొండపి ఎమ్మెల్యేగా మూడోసారి ముచ్చటగా హ్యాట్రిక్ సాధించి రికార్డు స్థాయిలో విజయకేతనం ఎగురవేసిన కొండపి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని గురువారం ఆయన నివాసంలో సింగరాయకొండ మండలం జనసేన పార్టీ నాయకులు నాయకురాళ్లు మర్యాదపూర్వకంగా కలిసారు. సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్ ఆధ్వర్యంలో స్వామిని జనసేన వీర మహిళలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## పొదిలిలో విజయోత్సవ సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్6)**

పొదిలి పట్టణంలోని 8వ వార్డులో టీడీపీ విజయోత్సవ సంబరాలు టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది ఎస్ఎం భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా త్వరలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న సీఎం చంద్రబాబు నాయుడు ఇద్దరికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రహ్మోత్సవాలలో శాంతి భద్రతల పరిరక్షణకి సహకరించాలి

**ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్‌కు చర్యలు**
**మాఢ వీధులలో సిమెంట్ రోడ్లకి ఇరువైపులా రథం కిందకి కుంగకుండా పటిష్ఠ చర్యలు**
**సీసీ రోడ్డులో గతుకులుకు మరమ్మతులు**
**రథానికి, కప్పలు వేసే వారికి, మోత కాపులకు భీమా సౌకర్యం**
**తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ పై ప్రత్యేక చర్యలు**
**దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో**
**మండల స్థాయి అధికారులు సమీక్ష సమావేశంలో అధికారులు చర్చ**

**ఫొటో నెం. 19, 20, 21**
**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 6)**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ నెలలో జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహ స్వామి క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సింగరాయకొండ ఎస్ఐ తుళ్లూరు శ్రీరాం దేవాదాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. గురువారం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో కార్యనిర్వహణ అధికారి కృష్ణ వేణి దేవాలయ పాలకవర్గ చైర్మన్, తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, అర్చక స్వాములతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి స్వామి వారి





బ్రహ్మోత్సవాల వైభవం గురించి అధికారులకు వివరించారు. సమీక్ష సమావేశంలో శాంతి భద్రతల పరిరక్షణ పర్యవేక్షించే పోలీస్ అధికారి శ్రీరాం అధికారుల దృష్టికి స్వయంగా తాను పరిశీలించి గుర్తించిన అందాలను తెచ్చారు. సుమారు 10 రోజులు జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పోలీసులకు దానికి గ్రామ పంచాయితీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ, గ్రామ ప్రజలు సహకరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలు చాలా ప్రధానం కావడం చేత పోలీస్ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వివరించారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్ పరంగా కొన్ని ప్రాంతాలను పార్కింగ్ కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దానికి భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. కొండ మీదకి వెళ్లే మార్గం, దక్షిణం వైపు మెట్ల మార్గం, రంథం తేరు, తోట, దేవుడి బాట, ప్రధాన మాడ వీధులలో రోడ్డుకి ఇరువైపులా రాకపోకలకు ఆటంకం కలగకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా దేవాదాయ శాఖ, గ్రామ పంచాయితీ తగిన చర్యలు తీసుకోవడం పై దృష్టి పెట్టాలని సూచించారు. గత ఏడాది అనుభవం దృష్ట్యా స్వామి వారి రథోత్సవం, కళ్యాణం సందర్భంగా ఎటువంటి సంఘటన చోటు చేసుకోకుండా మాఢ వీధులలో రోడ్డుకి ఇరువైపులా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఎస్సై శ్రీరాం అధికారులకు స్పష్టం చేశారు. తేరు నుంచి రథాన్ని జేసీబీ సాయంతో రోడ్డు మీదకు తీసుకొచ్చిన దగ్గర నుంచి ప్రధాన మాడ వీధులలో స్వామి వారు ఊరేగుతారని ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ రోడ్డు పక్కన మెతకగా ఉన్న చోట రథం కుంగకుండా ఆయా మలుపులు, రోడ్డు పై ఉండే గుంతలు, గతుకులకు మరమ్మతులు చేయాలని ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. స్వామి వారి రథం పైన ఎవరు పడితే వారు ఎక్కరాదని రథం పైన స్వామి వారి సేవకులు అర్చక స్వాములు, దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయించిన ప్రముఖులు మాత్రమే ఉండాలని దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రథం వద్ద పూర్తిగా పోలీస్ తగిన రక్షణ చర్యలు చేపడుతుందని పోలీసులకు సహకరించాలని అధికారులను కోరారు. గత ఏడాది జరిగిన స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాఢ వీధిలో ఊరేగుతున్న రథం ప్రమాదవశాత్తూ దక్షిణం నుంచి ఉత్తరానికి తిరిగే మలుపులో చోటు చేసుకున్న సంఘటన గురించి వివరించి ఆయన రథానికి చప్పలు వేసే వారికి, మోత కాపులు, రథానికి భీమా చెల్లింపు పై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బ్రహ్మోత్సవాలు



వైభవంగా జరిగేందుకు భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రెవెన్యూ యంత్రాంగం వైపు నుండి చేపట్టాల్సిన చర్యలు గురించి అధికారులు చర్చించారు.

గిరి ప్రదక్షిణ మార్గంలో చేపట్టాల్సిన చర్యలు గురించి సమావేశంలో అధికారులు సమీక్షించారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, అర్చకులు, పాలక మండలి, మండల అధికారులు పాల్గొన్నారు.

# తెప్పపై ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు తెప్పోత్సవంలో కామాక్షితాయి



**(షణ్ముఖ వెలుగు, కోవూరు, జూన్ 6)**

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి తెప్పోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం చక్ర స్వామితో పాటు శ్రీ మల్లికార్జున స్వామి సమేతంగా కామాక్షితాయులను ఊరేగింపుగా మేళ తాళాలతో తీసుకుని వచ్చి తెప్పపై నిలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం ఉభయకర్తలు పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు పాల్గొనగా శైవాగమన పద్ధతిలో తెప్పోత్సవాన్ని నిర్వహించారు. తెప్పోత్సవం సందర్భంగా నిర్వహించిన బాణాసంచా భక్తులను ఎంతగానో అలరించింది. తెప్పను మూడుసార్లు పెన్నా నదిలో మేళ తాళాలతో తిప్పి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. తెప్పను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా గజ ఈతగాళ్లతో తెప్పను పర్యవేక్షించారు.

**నేడు ధ్వజ అవరోహణ :** శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా చివరి రోజు శుక్రవారం ధ్వజ అవరోహణను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గిరి కృష్ణ పేర్కొన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ధ్వజారోహణ రాత్రి 8 గంటలకు అశ్వ వాహనంపై స్వామి అమ్మవారు ఊరేగింపు జరుగుతాయన్నారు. రాత్రి 10 గంటలకు ఏకాంత సేవ ప్రత్యేక పూల అలంకరణతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

# ఇప్పటికైనా వైసీపీ ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలు

**ప్రత్తిపాటి**

## టీడీపీ అధినేత చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి

**(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, జూన్ 6)**

ఇప్పటికైనా ప్రజలపై నిందలు వేయడం, సాకులు మాని వైసీపీ జగన్ రెడ్డి ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలని హితవు పలికారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడమంటే మోసాల పునాదులపై ఎదిగి అబద్ధపు ప్రచారాలతో నెట్టుకొచ్చినంత సులువు కాదని, ఇప్పటికైనా వాళ్లు తెలుసుకుంటే మేలు అని అన్నారు ఆయన. చంద్రబాబు వంటి అలుపెరగని పోరాటయోధుడిని అవమానించిన, అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన రోజే వాళ్ల గొయ్యి వాళ్లే తవ్వుకున్నారని, ఇంకా గ్రహించలేక పోతే ఎలా అని చురకలు అంటించారు. కూటమి అద్భుత విజయం, రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుతో పాటు కేంద్రంగా కీలకశక్తిగా తెలుగు దేశం పార్టీ అవతరించిన నేపథ్యంలో గురువారం పార్టీ అధినేత చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు ప్రత్తిపాటి. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలోనే ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నుంచి 33 వేలకుపైగా ఓట్లతో గెలుపొందిన ప్రత్తిపాటిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి అయిదేళ్లుగా వైకాపా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పార్టీని ఎంతగా విచ్ఛిన్నం చేయాలని చూసినా కార్యకర్తలు, నాయకుల్లో చంద్రబాబు నింపిన స్ఫూర్తే తమను మళ్లీ ఈ స్థాయిలో తలెత్తుకుని నిల్చునేలా చేసిందన్నారు.



# ఆది దంపతుల కల్యాణ మహోత్సవం



**(షణ్ముఖ వెలుగు, కోవూరు, జూన్ 6)**

బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆది దంపతుల కళ్యాణ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తరించారు. పదో రోజు కామాక్షితాయి కళ్యాణాన్ని కన్నుల విందుగా చేశారు. శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు శ్రీ వార్ల కళ్యాణ చదివింపులుగాను నగదు రూ.2,18,211, ఆన్లైన్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా రూ.7,914 వెరసి రూ.2,26,128 లు శ్రీవార్ల కానుకగా చదివించి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ఈవో విగిరి కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ మోహన్ కుమార్ తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 6)**

టీడీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు వారిరువురిని ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని సూచించారు.

# కందుల గెలుపును కాంక్షిస్తూ షిరిడీ సాయి మందిరంలో అన్నసంతర్పణ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)**

పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం మార్కాపురం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా వారికి ఆ బాబా ఆశీస్సులు ఉండాలని కాంక్షిస్తూ టీడీపీ ఆర్యవైశ్య నాయకులు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆర్యవైశ్య నాయకులు సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడు ఆకుతోటి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, నెలవల సుబ్రమణ్యంను కలిసిన టీడీపీ నాయకులు





**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూన్ 6)**

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికలు 2024లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ 29115 ఓట్లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. విజయం సాధించిన నెలవల విజయశ్రీని, టీడీపీ నాయకులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యంను ఆయన నివాసంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుదిరి పెంచలయ్య, సూళ్లూరుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేగ ప్రసాద్ సూళ్లూరుపేట రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలెంబెట్టి బుజ్జయ్య, టిడిపి సీనియర్ నాయకులు చంద్రయ్య, శ్రీను కలిశారు. శాలువా కప్పి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పాలన కావాలని కోరుతున్నారని అందుకనే తెలుగుదేశం పార్టీ ,జనసేన ,బిజెపి తరపున పోటీ చేసిన ప్రతి వ్యక్తి అఖండ మెజార్టీతో గెలిచారని తెలిపారు.

# టిడిపి ఘన విజయంతో నానాజీ నివాసంలో సంబరాలు

## ఎమ్మెల్యే సునీల్ కుమార్, కొండేపాటి గంగా ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కడివేడు టిడిపి నాయకులు, కార్యకర్తలు

## నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన మీ అందరికీ కృతజ్ఞతలు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూన్ 6)**

తిరుపతి జిల్లా టిడిపి ఘన విజయంతో తానంకి నానాజీ నివాసంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఎమ్మెల్యే సునీల్ కుమార్ , కొండేపాటి గంగా ప్రసాద్ కు శాలువా కప్పి, పూల బొకేతో కడివేడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పెనుబోలు జానకిరామ్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానకి రామిరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్‌పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం చిల్లకూరులో ఉన్న తానంకి నానాజీ నివాసంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి గోపాలయ్య, రామసుబ్బయ్య, కమ్మవారిపాలెం టిడిపి నాయకులు పచ్చ వెంకటేశ్వర్ల నాయుడు, రఘురామయ్య, కురగుండ వెంకయ్య ,కొమ్మలపూడి శ్రీనివాసులు, అంకి దశయ్య బాణాల లోకేష్ మునగపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడురు నియోజకవర్గ ప్రజానీకానికి రుణపడి ఉంటా

## నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు కృతజ్ఞతలు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూన్ 6)**

తిరుపతి జిల్లా సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో అత్యధిక ఓట్లతో గెలుపొందిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌ని గూడూరు పట్టణం అశోక్ నగర్‌లోని వారి స్వగృహం నందు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నన్ను ఇంత ఆదరించి అధిక ఓట్లతో గెలిపించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఋణపడి ఉంటానని అన్నారు. మీలో ఒకడిని, మీ కష్టాలు తెలిసిన వాడిగా, లోకల్‌గా నన్ను ఇంత ఆదరించిన మీ అందరి అభిమానానికి కృతజ్ఞతుడుని అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీరు చేసిన మేలు మరువలేనిదన్నారు. అందరం కలసి పనిచేద్దాం, నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.



# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 6)**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గురువారం సాయంత్రం నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలపై వారు చర్చించారు. డిఎస్పీ వెంట సిఐ అల్తాఫ్ హుస్సేన్ కూడా ఉన్నారు.

# 40 మంది దివ్యాంగులకు అన్నదానం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

ప్రవాస భారతీయుడు సాఫ్ట్‌వేర్ కంపెనీ సంస్థల అధినేత నోయిల్, స్వర్ణ దంపతుల కుమారుడు కేఏ రాజు పుట్టినరోజు సిబ్బందికి పసందైన విందు భోజనంతో మూడు పూటలా అన్నదానం చేశారు. వారికి ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష, సయ్యద్ షహనాజు మనస్ఫూర్తిగా పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.



# పొదిలి ఆర్టీసీ డిపో తనిఖీ

## సాధారణ తనిఖీలో భాగంగా డిపో తనిఖీ డిపోలోని అన్ని డిపార్ట్మెంట్ ఫైల్స్‌ను పరిశీలించిన ఆర్‌ఎం సుధాకర్ బాబు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)

పొదిలి ఆర్టీసీ డిపోను జిల్లా రీజనల్ మేనేజర్ సుధాకర్ బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పొదిలి ఆర్టీసీ బస్టాండ్ నుంచి నూతనంగా రెండు సూపర్ లగ్జరీ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. సిబ్బంది సమస్యలు తెలుసుకోవడం,లోపాలు ఏవైనా ఉంటే చక్కదిద్దే ప్రయత్నం చేసినట్లు ఆయన తెలిపారు. మహిళా కండెక్టర్స్ రెస్ట్ రూమ్ సరిగా లేదని ఫిర్యాదు అందిందని దానిని సరి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్.ఎం కార్యాలయనికి సంబంధించి వివిధ విభాగాలకు సంబంధించిన సిబ్బంది, డిపో మేనేజర్ జె సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# తలనొప్పిగా ఉందని టీ తాగుతున్నారా.. జాగ్రత్త..





టీ తాగడం అనేది చాలా మందికి రీఫ్రెష్ డ్రింక్. ఎవరైనా కలిసినా, ఎవరి దగ్గరికి వెళ్ళినా ముందుగా టీ తాగుదామా అని అడుగుతారు. అంత ఇంపార్టెన్స్ ఉంది కాబట్టే చాలా మంది టీ తాగుతారు. అయితే, టీ తాగితే రీఫ్రెష్‌గానే ఉంటుంది. కానీ, రెగ్యులర్‌గా పాలతో తయారైన టీ తాగడం వల్ల సమస్యలొస్తాయి. కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అవేంటో తెలుసుకోండి.

**అసిడిటీ..**కొన్ని ఫుడ్స్ తీసుకుంటే అసిడిటీ వంటి సమస్యలొస్తాయి. ఎక్కువగా టీ తాగితే అసిడిటీ సమస్యలొస్తాయి. ముఖ్యంగా పాలతో తయారైన టీతో అసిడిటీ, కడుపులో ఇబ్బంది, గ్యాస్ వంటి సమస్యలుంటాయి.

**టీ తాగడానికి బెస్ట్ టైమ్..**

**డీ హైడ్రేషన్..**

పాలతో తయారైన టీని తాగితే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. టీలోని కెఫిన్ డీహైడ్రేషన్‌ని ఏర్పడేలా చేస్తుంది. టీ ఎక్కువగా తాగేవారికి ఈ సమస్య తప్పదు.

**బీపి..**రెగ్యులర్‌గా టీ తాగితే.. వారిలో బీపి కంట్రోల్‌లో ఉండదు. దీని వల్ల బీపి సడెన్‌గా పెరుగుతుంది. లేదా సడెన్‌గా తగ్గుతుంది. ఇలా జరగడం అంత మంచిది కాదు. కాబట్టి, మీరు ఎక్కువగా టీ తాగడాన్ని తగ్గించుకోవాలి.

**నిద్ర సమస్యలు..**పాలతో తయారైన టీ ఎక్కువగా తాగేవారు నిద్ర సమస్యల్ని ఫేస్ చేస్తారు. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత, నిద్ర పోవడానికి ముందు కొన్ని గంటల ముందు టీ తాగితే సమస్య పెరుగుతుంది. టీలోని కెఫిన్ నిద్రలేమికి కారణమవుతుంది.

**డిప్రెషన్..**శరీరం, మనసు అలసిపోయినప్పుడు టీ తాగాలనుకుంటాం. కానీ, ఎక్కువగా టీ తాగితే శరీరంలో అదో రకమైన టెన్షన్ పెరుగుతుంది. ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జైటీతో బాధపడేవారు ఎక్కువ తాగడానికి దూరంగా ఉండడం మంచిది.

**తలనొప్పి..**చాలా మంది తలనొప్పిగా ఉందని టీ తాగుతారు. కానీ, నిజానికి టీ తాగడం వల్లే తలనొప్పి పెరుగుతుంది. బాడీలో డీహైడ్రేషన్ కారణంగా తలనొప్పి ఉంటుంది. ఆ టైమ్‌లో టీ తాగితే తలనొప్పి ఎక్కువగా ఉంటుంది.

**మలబద్ధకం..**టీ అంటే లిక్విడ్ ఫుడ్ అని చెప్పొచ్చు. కానీ, పాలు ఎక్కువ పాలు కలిపిన టీ తాగడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడతుంది. దీంతో మలసంబంధ సమస్యలొస్తాయి. శరీర వ్యర్థాలను తొలగించకపోవడం వల్ల మలబద్ధకం రావొచ్చు.

# చీరలో సన్నగా కనిపించాలంటే ఇలా చేయండి..



ఆడవారు చీరలు కట్టుకుంటే చూడ్డానికి చాలా బావుంటుంది. చాలా మంది ఫేవరేట్ డ్రెస్ ఏదంటే చీరలనే చెబుతారు. వారిని చీరల్లో చూడ్డానికి మగవారు కూడా ఇష్టపడతారు. అయితే, కొంతమంది మాత్రం చీరల్లో లావుగా కనిపిస్తామని ఇబ్బంది పడతారు. అలా కాకుండా కొన్ని టిప్స్ ఫాలో అయితే, చీరల్లో ఎవరైనా సన్నగా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి.

**షేప్ వేర్..**చీర కట్టుకున్నప్పుడు చాలా మంది స్కర్ట్స్ వేస్తారు. అయితే, అవి కాటన్‌తో తయారవుతాయి. కాస్తా బొద్దుగా ఉన్నవారిని మరింత లావుగా చూపిస్తాయి. అలా ఉన్నప్పుడు మంచి షేప్‌వేర్‌ని వేసుకోవడం వల్ల మీరు చూడ్డానికి సన్నగా నాజుగ్గా కనిపిస్తారు. ఇవి ఇప్పుడు ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి.

**స్కార్ఫ్‌ని ఇలా వాడండి..**



**హీల్స్..**అదే విధంగా, మాములుగా చెప్పులు వేసుకుంటారు చీరలు కట్టినప్పుడు ఆడవారు. అలా కాకుండా హీల్స్ వేసుకోండి. తేడా మీకే కనిపిస్తుంది.

**పల్చని చీరలు..**అదే విధంగా, చీరలు ఎంచుకున్నప్పుడు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కువగా బల్కీ శారీస్ కాకుండా సన్నని పలుచగా ఉండే చీరలు ఎంచుకోండి. ఇలాంటి చీరల్లో సన్నగా కనిపిస్తారు. అదే విధంగా, కుచ్చుళ్ళు పెద్దగా పెట్టండి. దీని వల్ల బాడీ షేప్ సరిగ్గా కనిపించేలా చేస్తుంది.

**ఒకే కలర్‌లో..**మల్టీకలర్ చీరలపై చిన్న చిన్న బొమ్మలు ఉండే డిజైన్స్ చీరల్ని ఎంచుకోండి. ఈ మధ్య ఎక్కువ మంది చీరలకి కాంట్రాస్టింగ్ బ్లౌజెస్ వేసుకుంటున్నారు. అయితే సన్నగా కనిపించాలంటే కాంట్రాస్టింగ్ కాకుండా మోనోక్రోమటిక్ కలర్స్ చీర, బ్లౌజ్ వేసుకుంటే మరింత అందంగా, నాజుగ్గా కనిపిస్తారు.

**అంచు ఉన్న చీర..**అంచులు ఉన్న చీరలు కట్టుకోవడానికి చూడ్డానికి అందంగా ఉంటాయి. అందుకే, పెద్ద బార్డర్స్ ఉన్న చీరలు కట్టుకోవడానికి ఇష్టపడతారు. కాబట్టి, చిన్న బార్డర్స్ ఉన్న చీరల్ని, బార్డర్ లేని చీరలని సెలక్ట్ చేసుకోండి. వీటి వల్ల సన్నగా కనిపించేలా చేస్తుంది.

# ఈ ఆసనాలతో లోబీపి సమస్య తగ్గుతుంది..

లోబిపి ఉంటే అది గుండె జబ్బుల, ఇతర సమస్యలకి దారి తీస్తాయి. ఈ సమస్య కారణంగా, బ్రెయిన్, ఇతర అవయవాలకి రక్త ప్రసరణ, ఆక్సీజన్ సరఫరా, పోషకాలు అందకుండా పోతాయి. కానీ, కొన్ని యోగాసనాలతో లోబీపి సమస్య తగ్గుతుంది. అదెంటో తెలుసుకోండి.

**మత్స్యాసనం..**డీహైడ్రేషన్ తగ్గితే రక్త ప్రసరణ, గుండె సమస్యలకి కారణవుతుంది. మత్స్యాసనం చేస్తే రక్తపరిమాణం తగ్గే సమస్య తొలగి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఎలా చేయాలి?



మోకాళ్ళని వంచి.. పాదాలను నేలపై చదునుగా ఉంచి నేలపై పడుకోండి. ఇప్పుడు కాళ్ళని నిటారుగా చేసి చేతులు రెండు వైపులా ఉంచాలి. ఇలా తుంటిని పైకి లేపి రెండు చేతులని కిందికి పెట్టాలి. ఊపిరి పీల్చుకుంటూ మోచేతులని వంచి శరీర పైభాగాన్ని పైకి ఎత్తండి.

ఛాతీని మాత్రమే పైకి లేపి తలని వెనక్కి తీసుకురండి. ఇదే భంగిమలో కాసేపు ఉండండి.

**ఉత్తనాసన..**ముందుకు వంగి చేసే ఈ ఆసనం బ్రెయిన్, థైరాయిడ్, పిట్యూటరీ గ్రంధులకి సరైన రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. రక్తపోటుని కంట్రోల్ చేస్తుంది.

**ఎలా చేయాలంటే..**





ముందుగా నిలబడాలి. డీప్ బ్రీథ్ తీసుకోండి. మీ తలపై మీ చేతులని పైకి లేపండి. ఇప్పుడు ముందుకు వంగుతూ అరచేతితో నేలని తాకడానికి ప్రయత్నించండి. నుదురు మోకాలికి తాకేలా చూడండి.

మీకు వంగడం కష్టంగా ఉంటే మోకాళ్ళని కొద్దిగా వంచొచ్చు.

తిరిగి నిలబడి శ్వాస తీసుకుంటూ చేతలని తలపైకి తీసుకురండి.

శ్వాస వదులుతూ చేతులని నెమ్మదిగా కిందకి వంచండి.

**ఉష్ట్రాసన..**ఉష్ట్రాసన అనేది చేయడం వల్ల బ్రెయిన్‌కి రక్త ప్రసరణ, నాడీ వ్యవస్థ, వెన్నుపూసని బలంగా మారుతుంది. దీనికోసం మోకాళ్ళపై కూర్చోండి. చేతులని పైకి లేపండి. మెల్లిగా వెనక్కి వంచుతూ తలని వెనక్కి తీసుకువస్తూ చేతులతో పాదాలను పట్టుకోండి. ఊపిరి తీసుకుంటూ తలని వెనక్కి తీసుకోండి. ముఖం నేలవైపు ఉండాలి. వెన్ను భాగం వంపులా ఉంటుంది. ఇప్పుడు అరచేతిని అరికాలిపై ఉంచి దానికి సపోర్ట్ ఇవ్వాలి. 15 నుంచి 20 సెకన్ల పాటు ఇదే పొజిషన్‌లో ఉండి ఊపిరి వదులుతూ తిరిగి యథాస్థానానికి రండి.

**పద్మ సర్వాంగాసన..**ఈ ఆసనం మెదడు, పిట్యూటరీ, థైరాయిడ్ గ్రంథులకి సరైన రక్త ప్రసరణని ప్రోత్సహిస్తుంది. దీని వల్ల శరీరానికి తాజాదనం, బ్రెయిన్ శక్తిని ఇస్తుంది.

**ఎలా చేయాలంటే..**ఊపిరి పీల్చుకోండి.. మోకాళ్ళని వంచండి. ఎడమ వెనుక కాలుని కుడి తొడపైకి కుడి వెనుక కలుని ఎడమ తొడపైకి తీసుకురండి. ఇప్పుడు శ్వాస తీసుకుంటూ కాళ్ళని పైకి ఎత్తండి. మోకాళ్ళని కలిపి, తుంటిని ముందుకు తీసుకురండి. 30 సెకన్ల పాటు ఈ భంగిమలోనే కాలుని ఇలా ఉంచి నెమ్మదిగా కిందికి దించండి.

# క్యారెట్స్‌తో వీటిని కలిపి ప్యాక్ వేస్తే జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది..





క్యారెట్స్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్ అత్యంత పోషకమైన రూట్ వెజిటేబుల్ ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. క్యారెట్‌ని వాడడం వల్ల జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. దీని వల్ల జుట్టు పెరగడానికి క్యారెట్‌ని ఎలా వాడాలో తెలుసుకోండి.

**క్యారెట్ ఎగ్ మాస్క్..**

**కావాల్సిన పదార్థాలు..**



క్యారెట్ – 1
గుడ్డు – 1
ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం..**



గుడ్లని మిక్సీ జార్‌లో వేసి అందులోనే ఆలివ్ ఆయిల్, క్యారెట్ ముక్కలు వేసి మిక్సీ పట్టండి. దీనిని జుట్టుకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో క్లీన్ చేయండి. దీని వల్ల జుట్టు చిట్లడం, జుట్టు రాలడం తగ్గుతుంది. ఈ ప్యాక్స్ వాడిన తర్వాత కెమికల్ షాంపూలు కాకుండా నేచురల్ షాంపూలు వాడడం మంచిది.

జుట్టుని ఒత్తుగా పెంచే క్యారెట్ టిప్స్..

కొబ్బరిపాలతో..

కావాల్సిన పదార్థాలు..

క్యారెట్ – 1
కొబ్బరిపాలు – పావు కప్పు..

తయారీ విధానం..





క్యారెట్‌ని చిన్న ముక్కలుగా చేసి మిక్సీ జార్‌లో మెత్తగా చేసి రసాన్ని మాత్రమే ఫిల్టర్ చేయండి. కొబ్బరిపాలని తీసుకున్న తర్వాత అందులో క్యారెట్ జ్యూస్ వేసి బాగా కలపాలి. కాటన్ బాల్ తీసుకున్న తర్వాత అందులో క్యారెట్ జ్యూస్ వేసి బాగా కలపాలి. కాటన్ బాల్ సాయంతో దీనిని తలకి అప్లై చేయండి. 30 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో జుట్టుని క్లీన్ చేసుకోవాలి. కొబ్బరిపాలలో జుట్టు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి. జుట్టు డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**క్యారెట్, అరటిపండు మాస్క్..**

క్యారెట్ – 1
పెరుగు – 2 టేబుల్ స్పూన్లు
అరటిపండు – 1

**తయారీ విధానం..**అరటిపండుని గుజ్జులా చేయండి. దీనిని పెరుగు, క్యారెట్ ముక్కలు వేసి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ పేస్టుని జుట్టుకి అప్లై చేసి ఆరిపోయేవరకూ అలానే ఉంచి మైల్డ్ షాంపూతో క్లీన్ చేసుకోండి. అరటిపండు ఓ సహజ మాయిశ్చరైజర్. జుట్టుని సిల్కీ స్మూత్‌గా మార్చుతుంది. జుట్టు రాలే సమస్యని తగ్గిస్తుంది.

**క్యారెట్ అవకాడో మాస్క్..**

కావాల్సిన పదార్థాలు.. క్యారెట్స్ – 2, అవకాడో – సగ భాగం, తేనె – 2 టేబుల్ స్పూన్లు

**ఏం చేయాలి?**

క్యారెట్, అవకాడోని చిన్న ముక్కలుగా కట్ చేసి మెత్తగా చేయాలి. అందులో తేనె వేసి మెత్తని మిశ్రమంలా చేయాలి. తర్వాత దీనిని స్కాల్ప్ నుంచి రూట్స్ వరకూ జుట్టుకి అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. తర్వాత దీనిని స్కాల్ప్ నుంచి హెయిర్ రూట్స్ వరకూ జుట్టుకి అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. 20 నుంచి 20 నిమిషాల అలాగే ఉంచి ఆపై మైల్డ్ షాంపూతో క్లీన్ చేయాలి.

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
8 | 07.06.24
శుక్రవారం

# ముందు 'భజే వాయు వేగం'.. తర్వాత 'స్పై' – ఐశ్వర్య మేనన్



'స్పై' తో హీరోయిన్‌గా తెలుగు వారికి పరిచయమైన కోలీవుడ్ నటి ఐశ్వర్య మేనన్ . త్వరలోనే 'భజే వాయు వేగం' తో మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నారామె. కార్తికేయ గుమ్మకొండ హీరోగా నూతన దర్శకుడు ప్రశాంత్ రెడ్డి తెరకెక్కించిన చిత్రమిది. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ఐశ్వర్య పలు విశేషాలు పంచుకున్నారు. ఆ సంగతులు ఆమె మాటల్లోనే..

"తమిళనాడులోని ఈరోడ్ నా స్వస్థలం. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. అన్నయ్య వైద్యుడు. నేను భరతనాట్యం డ్యాన్సర్‌ని. బాల్యం నుంచీ సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా ఉండేదాన్ని. కొన్ని కమర్షియల్ యాడ్స్‌లోనూ నటించా. ఇంజినీరింగ్ పూర్తయ్యాక నటనపై దృష్టి పెట్టా. హీరోయిన్‌గా తెలుగులో నేను ఫస్ట్ సైన్ చేసిన ప్రాజెక్టు 'భజే వాయు వేగం'. కానీ, రెండో సినిమా 'స్పై' ముందుగా విడుదలైంది. రెండింటిలోనూ విభిన్న పాత్రలు పోషించా. ప్రతి చిత్రాన్నీ ఇష్టపడే చేస్తాం. అన్నీ విజయాలు అందుకోవాలనే కోరుకుంటాం. కానీ, ఫలితం మన చేతుల్లో ఉండదు. అది ప్రేక్షకులు ఇవ్వాల్సిందే"

"ఆర్ఎక్స్ 100' సినిమాలోని కార్తికేయ నటన నన్ను ఆకట్టుకుంది. ఆయనతో కలిసి నటించాలనే కోరిక 'భజే వాయు వేగం'తో నెరవేరింది. తెలుగులో మరో చిత్రాన్ని ఖరారు చేశా. త్వరలో అధికారిక ప్రకటన వస్తుంది. మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. తమిళంలో ఓ సినిమాలో నటిస్తున్నా. మలయాళంలో మమ్ముట్టి హీరోగా తెరకెక్కుతున్న 'బజూక'లో కీలక పాత్ర పోషించా" అని తెలిపారు.

# శర్వానంద్‌కు బిరుదు ఇచ్చిన నిర్మాత.. ఏ స్టార్ అంటే?




శర్వానంద్ కృతిశెట్టి జంటగా నటించిన చిత్రం 'మనమే' ఈ సినిమాకి శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్‌లో బుధవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. దర్శకులు మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేశ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, చిత్రం మంచి విజయం అందుకోవాలని **ఇకపై చామింగ్ స్టార్ శర్వానంద్..**

ఇదే వేడుకలో చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ శర్వానంద్‌కు బిరుదు ఇచ్చారు. అదే చామింగ్ స్టార్. ఈ మేరకు రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. వేడుకను ఉద్దేశించి శర్వానంద్ మాట్లాడుతూ.. "ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ, పవన్ కల్యాణ్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు. కష్టపడ్డారు.. మంచి ఫలితం అందుకున్నారు. ఇదంతా చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. రిజల్ట్స్‌తో పండగ వాతావరణం నెలకొంది. జూన్ 7న మన సినిమా రూపంలో మరో పండగ వస్తుంది. దాని తర్వాత 27న 'కల్కి 2898 ఏడీ' పండగ. ఇకపై అన్నీ మంచి రోజులే. ప్రేక్షకులకు ఎప్పుడూ కొత్తదనం ఉన్న సినిమాలే ఇవ్వాలని కోరుకుంటా. సమయం ఎంత విలువైందో ఈ సినిమాలో చూపించాం. అలా అని సందేశం ఇచ్చే ప్రయత్నం చేయలేదు. ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. చివరి 40 నిమిషాల చిత్రం మిమ్మల్ని మరో ప్రపంచానికి తీసుకెళ్తుంది. ఈ మూవీ తప్పక బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. ఈ ప్రాజెక్టును నేనెంతగానో ప్రేమించా. శ్రీరామ్ ఆదిత్య ప్రతిభావంతుడు. ఈ ఈవెంట్‌ను పిఠాపురంలో నిర్వహించాలనుకున్నాం. కానీ, అనుమతి లభించలేదు. సక్సెస్ పార్టీ అక్కడే ఉండొచ్చు" అని అన్నారు.

# తండేల్.. నా కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రం నాగచైతన్య

'తండేల్' మూవీలోని తన పాత్ర కోసం తొమ్మిది నెలల పాటు కష్టపడ్డానని నాగచైతన్య అన్నారు. ఆయన కథానాయకుడిగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సాయిపల్లవి కథానాయిక. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చైతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఓటీటీలకు ఆదరణ ఎక్కువగా ఉన్న ఈ కాలంలో ప్రేక్షకులను థియేటర్‌కు రప్పించాలంటే ఏదో కొత్తగా చూపించాలి. అద్భుతమైన విజువల్స్‌తోనే అది సాధ్యం. అయితే, అదొక్కటే సరిపోదు. ప్రస్తుతం మార్కెట్‌కు ఏది అవసరమో దాన్ని గుర్తించి ప్రేక్షకులకు అందించాలి. రాసుకున్న కథ, దాని పరిధి మేరకు సహజత్వం తీసుకురావడమన్నది ఎంతో అవసరం. మరీ ముఖ్యంగా కథలోని పాత్రలకు నటీనటులు చక్కగా సరిపోవాలి. 'తండేల్' కోసం



నేను 9 నెలల పాటు సిద్ధమయ్యా. ఇదొక స్ఫూర్తిమంతమైన కథ. శ్రీకాకుళం యాసతో సహా నా పాత్ర కోసం అవసరమైన ప్రతీదానిని నేర్చుకున్నా. నా కెరీర్‌లోనే ఇదొక భారీ చిత్రమవుతుంది" అని చైతన్య చెప్పుకొచ్చారు.

మత్స్యకార యువకుడిగా నాగచైతన్య ఇందులో నటిస్తున్నారు. యథార్థ సంఘటనల ఆధారంగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథగా చందూ దీన్ని తీర్చిదిద్దుతున్నారు. సముద్రం ఇతివృత్తంగా సాగే కథ కావడంతో విజువల్స్‌పరంగానూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా అండర్ వాటర్ సీక్వెన్స్ అద్భుతంగా ఉంటాయని చెబుతున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'తండేల్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని బన్ని వాస్ నిర్మిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.

# 'కాంచన 4' వచ్చేస్తోంది.. రిలీజ్ అప్పుడేనా




రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంచన'. హారర్ కామెడీ జానర్‌లో ట్రెండ్‌ని సెట్ చేసిన ఈ సినిమా ఇప్పటికే మూడు భాగాలుగా వచ్చి భారీ హిట్‌ను అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి నాలుగో పార్ట్‌ను ప్రకటించారు. 'కాంచన 4' పేరుతో ఇది రానుంది. సెప్టెంబర్‌లో దీని షూటింగ్ ప్రారంభించనున్నారు. దీనికి కూడా లారెన్స్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది వేసవి కానుకగా దీన్ని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. లారెన్స్ దర్శకత్వంలో 2011లో విడుదలైన 'కాంచన' విజయాన్ని సాధించింది. దీంతో 2015లో రెండో పార్ట్‌ను విడుదల చేయగా అది కూడా మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. 2019లో 'కాంచన-3'ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. అది విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దీంతో నాలుగో భాగం కోసం సినీ ప్రియులు ఎదురుచూశారు. తాజాగా దీన్ని ప్రకటించడంతో వారంతా సంబర పడుతున్నారు. మూడు భాగాల్లో లారెన్స్ ప్రధానపాత్రలో నటించగా కోవై సరళ, శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు.

# కంగనా 'ఎమర్జెన్సీ' మరోసారి వాయిదా.. కారణమిదే




బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ తాజాచిత్రం 'ఎమర్జెన్సీ' ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. ఈ సినిమా జూన్ 14న విడుదలచేయనున్నట్లు గతంలో ప్రకటించారు. అయితే, కంగనా ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో వాయిదా వేశారు.

'మా క్వీన్ కంగనా రనౌత్‌పై మీరు చూపుతున్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. దేశం కోసం తన కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి, దేశానికి సేవ చేయాలని ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రస్తుతం పూర్తి ప్రాధాన్యతను రాజకీయాలకు ఇస్తున్నారు. అందుకే ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నాం. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తాం. ఈ సినిమా కచ్చితంగా మీకు నచ్చుతుందని హామీ ఇస్తున్నాం. నిరంతరం సపోర్ట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు' అని పోస్ట్‌లో పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ అభ్యర్థిగా భాజపా తరఫున కంగనా పోటీ చేయనున్న విషయం తెలిసిందే.

**గాయంతోనే కేన్స్‌కు ఐశ్వర్యరాయ్.. వీడియో వైరల్**

'ఎమర్జెన్సీ'విషయానికొస్తే.. కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. స్వతంత్ర భారతదేశంలో చీకటి రోజులుగా పిలిచే ఎమర్జెన్సీ నాటి పరిస్థితుల్ని ఆధారంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో కంగన.. ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఆమె నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఒక సందర్భంలో ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. తనకు సంబంధించిన ఆస్తులన్నింటినీ దీని కోసం తనఖా పెట్టినట్లు చెప్పారు. మొదటి షెడ్యూల్ సమయంలో డెంగీ బారినపడి రక్తకణాల సంఖ్య భారీగా పడిపోయినా షూట్‌లో పాల్గొనాల్సి వచ్చిందన్నారు.

# 'దేవర' వర్సెస్ 'వేట్టయాన్'.. ఎన్టీఆర్‌తో పోటీకి సిద్ధమైన రజనీకాంత్



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ తన రాబోయే సినిమాల అప్‌డేట్స్ షేర్ చేశారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా హిమాలయాలకు వెళ్లిన ఆయన అక్కడ సాధువులతో సమయం గడుపుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. తాజాగా మీడియాతో మాట్లాడుతూ అప్‌కమింగ్ సినిమాలు 'కూలీ', 'వేట్టయాన్'లకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. "వేట్టయాన్' దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. నా పాత్ర షూటింగ్ పూర్తయింది. ఇతర నటీనటులకు సంబంధించిన కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. అలాగే లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చేస్తున్నా. దాని షూటింగ్ జూన్ 10 నుంచి ప్రారంభించనున్నారు' అని తెలిపారు. తన ఆధ్యాత్మిక యాత్ర గురించి మాట్లాడుతూ.. 'ప్రతి ఏడాది ఇలా యాత్ర చేయడం వల్ల కొత్త అనుభూతి పొందుతాను. అందరికీ ఇలాంటి ప్రయాణం అవసరం. దీనివల్ల ప్రశాంతత లభిస్తుంది. దైవంపై నమ్మకం పెరుగుతుంది' అన్నారు. రజనీకాంత్ ఈ అప్‌డేట్ ఇచ్చిన దగ్గర నుంచి సోషల్ మీడియాలో 'దేవర' వర్సెస్ 'వేట్టయాన్' చర్చ మొదలైంది. ఎన్టీఆర్ (%శ్రీఊష్ట్ర%) హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'దేవర'. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రం తమిళంలోనూ రిలీజ్ కానుంది. దీంతో ఆ తేదీన బాక్సాఫీస్ వద్ద పోరు ఖాయమంటున్నారు సినీ ప్రియులు. 'వేట్టయాన్' విషయానికొస్తే.. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఇందులో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com